

డిప్యూటీ ఎంఇఒగా హరిప్రసాద్

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు ఇన్‌ఛార్జి ఉప విద్యాశాఖాధికారిగా ఎం.హరిప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కావలి డివిజన్ ఉప విద్యాశా ఖాధికారిగా విధులు నిర్వహిస్తున్న హరిప్రసాద్‌కు కందుకూరు ఉపవిద్యాశాఖాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ విద్యాశాఖ ఉన్నతాధి. కారులు ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన స్థానిక ఉప విద్యాశాఖాధికారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలువురు ఎంఇఒలు, వివిధ హైస్కూల్స్ ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు వారికి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు.

పుష్ప గుచ్చం అందజేస్తున్న దృశ్యం

'మేరిగ' ఏకగ్రీవం..!

తూర్పు రాయలసీమ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్య ర్థుల నామినేషన్లు శుక్రవారం ఎన్నికల అధి కారులు పరిశీలించారు. గ్రాడ్యు యేట్ ఎంఎల్‌సి అభ్యర్థుల్లో 7 నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. మొత్తం 23 మంది నామినేషన్లు దాఖలు చేశారు. టీచర్లు ఎంఎల్‌సికి సంబంధించి ఎనిమిది మంది నామినేషన్లు ఆమోదించినట్లు చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.హరి నారా యణన్ తెలిపారు. స్థానిక సంస్థల ఎంఎల్‌సిలకు సంబం ధించి రెండు దరఖాస్తులు వచ్చా యి. అందులో స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్క రణకు గురైంది. వైసిపి అభ్యర్థి మేరిగ మురళీధర్ ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.

- నామినేషన్ల పరిశీలన
- గ్రాడ్యుయేట్‌కు 7తిరస్కరణ
- టీచర్స్‌కు 8 ఆమోదం



మేరిగ మురళీధర్ (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్, టీచర్స్, స్థానిక సంస్థల ఎంఎల్‌సిలకు సంబంధించి నామినేషన్లు పరిశీలన శుక్రవారం చిత్తూరు, నెల్లూరులో జరిగింది. టీచర్లు సంబంధించి ఎనిమిది మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. ఇందుకు సంబందించిన వివరాలను చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.హరి నారాయణన్ ప్రకటించారు. చిత్తూరుకు చెందిన గుర్రం రామమూర్తి 2. నెల్లూరు జిల్లాకు చెందిన వైసిపి అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి పర్వత రెడ్డి, 3.నెల్లూరు జిల్లాకు చెందిన ప్రవీణా పర్వత రెడ్డి, 4. నెల్లూరు జిల్లా కావలికి చెందిన కుట్టుబోయిన బ్రహ్మానందం, 5. నెల్లూరుకు చెందిన పిడిఎఫ్ అభ్యర్థి బాబురెడ్డి పొక్కిరెడ్డి, 6. అన్నమయ్య జిల్లా కలిగిరి మండలానికి చెందిన ధనుంజయ శివయోగి, 7.నెల్లూరు జిల్లా వింజమూరు మండలానికి చెందిన చిన్నరమణా రెడ్డి లక్కు, 8.నెల్లూరు జిల్లా వింజమూరు మండలానికి చెందిన అన సూయమ్మ లక్కు, వయసు నామినేషన్లు దాఖలుచేశారు. తూర్పు రాయలసీమ (ప్రకాశం,నెల్లూరు,చిత్తూరు) పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థులు మొత్తం 23 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అందులో 7 దరఖాస్తులను అధికారులు వివిధ కారణాలతో తిరస్కరించారు. ఆమోదం పొందిన వారిలో 1.నెల్లూరు జిల్లాకు చెందిన కంచర్ల శ్రీకాంత్ చౌదరి (టిడిపి) 2.బాపట్ల జిల్లాకు చెందిన నీలం శామ్యూల్ మోసెస్ (ఇండపెండెంట్) 3.ప్రకాశం జిల్లాకు చెందిన కిరణ్ దాసరన్న మట్టె గుంట (ఇండిపెండెంట్) 4.ప్రకాశం జిల్లాకు చెందిన మాదసి జాలారావు (ఇండిపెండెంట్) 5. ప్రకాశం జిల్లాకు చెందిన భాస్కరరావు కమ్మిశెట్టి (ఇండిపెండెంట్) 6.తిరుపతి జిల్లా వాకాడు మండలానికి చెందిన బొట్టి కాయల చంద్రశేఖర్(ఇండిపెండెంట్) 7. తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, తరపున ఎస్.జగదీశ్వర నాయుడు (బిజెపి) నామినేషన్ దాఖలు చేశారు. 8. తిరుపతి జిల్లా కోట మండలానికి చెందిన శ్యాం ప్రసాద్ రెడ్డి పేర్నాటి (వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ) 9. తిరుపతి జిల్లా కోట మండలానికి హేమ సుష్మిత పెర్నటి, (ఇండిపెండెంట్) 10. నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన అలివినేని సరిత, (ఇండిపెండెంట్) 11. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలానికి చెందిన పల్లిపట్టు అభినవ్ విష్ణు, (ఇండిపెండెంట్) 12. ప్రకాశం జిల్లా కనిగిరి మండలానికి చెందిన మీగడ వెంకటేశ్వర రెడ్డి, (పిడిఎఫ్) 13. ప్రకాశం జిల్లా త్రిపురా ంతకం మండలానికి చెందిన పాలంక రెడ్డి, (ఇండిపెండెంట్) 14. ప్రకాశం జిల్లా మద్దిపాడుకు చెందిన గుల్లపల్లి వీరభద్రాచారి, (ఇండిపెండెంట్) 15. తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన దొడ్ల శ్రీహరి, (ఇండిపెండెంట్) 16. చిత్తూరు జిల్లా గంగవరం మండలానికి చెందిన పూసల రవి, (ఇండిపెండెంట్) 17. నెల్లూరు జిల్లా టంగుటూరుకు చెందిన అంకయ్య చౌదరి మక్కెన, (ఇండిఎండెంట్) 18.నెల్లూరు జిల్లా అల్లూరు మండలానికి చెందిన నక్కా దినేష్, (ఇండిపెండెంట్)19. తిరుపతికి చెందిన కరుణానిధి చిరిపి రెడ్డి, (ఇండిపెండెంట్) 20. ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలానికి చెందిన కొమ్ము యోహోను, (ఇండిపెండెంట్) 21. తిరుపతి జిల్లా వాకాడుకు చెందిన జైపాల్ అప్పంగారి, వయసు: 35 (ఇండిపెండెంట్) 22. చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలానికి చెందిన బుస్సా రాజేంద్ర, (ఇండిపెండెంట్) 23. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలానికి చెందిన మహేందర్ రెడ్డి నంద్యాల, (ఇండిపెండెంట్) నామినేషన్లు ఆమోదం పొందాయి. గ్రాడ్యుయేట్‌కు సంబంధించి ఏడు నామి నేషన్లు అధికారులు తిరస్కరించారు. అందులో 1.ఒంగోలుకు చెందిన రాయపాటి జగదీశ్, (ఇండిపెండెంట్) 2. బాపట్ల జిల్లా కారంచేడు మండలానికి చెందిన గిరి శ్రీనివాస రావు, (ఇండిపెండెంట్) 3. ప్రకాశం మండలం పొన్నలూరు మండలానికి చెందిన శివ ప్రసాద్ రెడ్డి గుండాల, (ఇండిపెండెంట్) 4. తిరుపతి జిల్లా చిల్లకూరు మండలానికి చెందిన కల్లిరెడ్డి శ్రీకాంత్, (ఇండిపెండెంట్) 5.చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలానికి చెందిన పి.రేఖ, (ఇండిపెండెంట్) 6. హైదరాబాద్‌కు చెందిన చెముకుల సుధాకరయ్య, (బహుజన ముక్తి) 7. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలానికి చెందిన పట్నం శ్రీరాములు, (ఇండిపెండెంట్) ఉన్నాయి. నెల్లూరు స్థానిక సంస్థల ఎంఎ ల్‌సిగా రెండు నామినేషన్లు వచ్చాయి. అందులో ఇండిపెండెట్ అభ్యర్థి డి. నరేంద్ర ప్రసాద్ నామినేషన్ తిరస్కరణకు గురైంది. వైసిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేసిన మేరిగ మురళీ నామినేషన్ ఒక్కటే ఉండడంతో ఇది ఏకగ్రీవం కానుంది.

26న జక్కా పార్వతమ్మ సంస్మరణ సభ

ప్రజాశక్తి-నెల్లూరు

ఆదర్శ కమ్యూనిస్టు, సిపిఎం జిల్లా ఉద్యమ నిర్మాత అమరజీవి జక్కా వెంకయ్య సతీమణి జక్కా పార్వతమ్మ సంస్మరణ సభ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జక్కా వెంకన్న వెన్నంటి ఉండి అన్ని ఉద్యమాల్లో భర్త అడుగుజాడల్లో నడిచి, ప్రజా ఉద్యమాల్లో తనదైన శైలీలో పాల్గొన్న మహనీయురాలు జక్కా పార్వతమ్మ ఆదర్శాలను నేటి, భవ్యష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరగబోవు ఈ సంస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సంస్మరణ సభలో అందరూ పాల్గొని ఆదర్శమూర్తికి నివాళు లర్పించాలని కోరారు.

ఇల్లు కూల్చివేత దారుణం

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక నవలాకుల తోట ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో నిరుపేద ఇంటిని జెసిబితో కూల్చివేయడం దారుణమని బాధిత కుటుంబ సభ్యులు వాపోతున్నారు. 3వ డివిజన్ కార్పొరేటర్‌కు స్వయాన మేనమామ అయిన సంక్రాంతి కళ్యాణ్ సహకారంతో తమ ఇంటిని కూల్చివేశారని బాధితురాలు షేక్ తహెరా ఆవేదన వ్యక్తం చేసింది. అప్పు తెచ్చుకొని ఇంటిని నిర్మించుకుంటున్న తనను సయ్యద్ జాఫర్ మోహుద్దీన్ అలియాస్ ఇంతియాజ్, అతని సోదరుడు సయ్యద్ ఖాజా మోహిద్దీన్ ఇరువురు తమ స్థలాన్ని ఆక్రమించుకోవాలని గత కొన్ని రోజులుగా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించింది. ఈ క్రమంలో తన భర్త షేక్ షాన్‌వాజ్‌పై దాడికి పాల్పడ్డారంటూ కన్నీటి పర్యంతమైంది. తన భర్త ఆటో నడుపుకుంటు వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్నామని, తెలిసిన వారి వద్ద నుంచి అప్పుతెచ్చుకొని ఇంటిని నిర్మించుకుంటున్న సమయంలో ఇటువంటి చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. ప్రభుత్వ అధికారులు ఈ ఘటనపై విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని బాధితురాలు వాపోయింది.

నిబంధనలు తప్పక పాటించాలి

పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు: సఫాయి మిత్ర సురక్షా ఛాలెంజ్ పథకం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలతో మున్సిపల్, కార్పొరేషన్ కార్మికులకు రక్షణ సాధ్యమవుతుందని, దైనందిన విధులలో ఆయా నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. భూగర్భ డ్రెయిను కార్మికులు, డీ స్లెడ్జింగ్ ఆపరేటర్ల ద్వారా ఆధునిక మర యంత్రాల సాయంతో నగర వ్యాప్తంగా చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ముందుగా స్థానిక ములుముడి బస్టాండ్ కూడలి, రామ్మూర్తి నగర్ ప్రాంతాల్లో స్తంభించిన మ్యాన్ హోల్స్ ను శుభ్రం చేసేందుకు మానవ రహిత అధునాతన యంత్రాలైన బాండీకూట్, జెట్టింగ్ మెషీన్ల వినియోగాన్ని కమిషనర్ పరిశీలించారు. అనంతరం హరనాధపురంలోని భూగర్భ డ్రెయిను కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎఫ్.ఎస్.టి.ప్లాంట్ ను కమిషనర్ సందర్శించి మురుగునీటి శుద్ధి విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక చిన్న బజారు మార్కెట్ సమీపంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించి, సిబ్బంది విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. భూగర్భ డ్రైను పనులలో భాగంగా మ్యాన్ హెూల్స్ శుభ్రతకై యంత్రాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన అన్ని రక్షణా నిబంధనలను పాటిస్తూ, స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ చంద్రయ్య, ఏ.ఈ మాధవి పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక బిలాల్ నగర్ సచివాలయం కన్వీనర్లు, గహసారధులు అవగాహనా కార్యక్రమం శుక్రవారం 30వ వార్డు నాంచారమ్మ కాలనీలో కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఈకార్యక్రమానికి సచివాలయం కన్వీనర్ పల్నాటి చెన్నయ్య అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా జెసిఎస్ పట్టణ కో–ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర రాజకీయ పై నూతన వ్యవస్థ ప్రవేశ పెట్టి యువతను,మహిళలను ప్రోత్సాహిస్తున్నారన్నారు.గహసారధులు తమ పరిధిలోని గహాలను సందర్శించి జగనన్న అందించిన సంక్షేమ కార్యక్రమాలు, కందుకూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు మానుగుంట మహిధర్ రెడ్డి అమలు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలు వివరించాలన్నారు.అర్హతలు కలిగి సం క్షేమం అందని కుటుంబాలకు పథకాలు అందించే విధంగా గహసారధులు పనిచేయా లన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజామద్దతు కూడగట్టా లన్నారు.ఈ అవగాహన సమావేశంలో కన్వీనర్లు, గహసా రధుల పని విధానంను వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, బి.సి.సెల్ జిల్లా అధ్యక్షుడు జాజుల కోటేశ్వరరావు, కష్ణ బలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాశంకుమారి, యువజన రాష్ట్ర కార్యదర్శి గణేష్, గంగిరెడ్డి, జనార్దనస్వామి, రావులకోల్లు బ్రహ్మానందం, దాసరి మాల్యాద్రి, సచివాలయం కన్వీనర్లు పాశం కొండ య్య, బోగిశెట్టి దత్తాత్రేయ, చనమాల కోటేశ్వరరావు, ఎఎంసి డైరెక్టర్ గేరామనోహర్, సచివాలయం పరిధిలోని గహసా రధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. తొలుత మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని 5వ వార్డు బందావనంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల తరపున సిఐటియు నాయకులు ఓటర్లను కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలని, ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డికి మీ మొదట ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచారంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, గౌస్ భాషా,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపించాలని స్థానిక ఎల్ఐసి ఆఫీసు సచివాలయంలో శుక్రవారం ప్రచార క్యాంపెయిన్ జరిగింది. ఈ క్యాంపెన్లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సల్మా మాట్లాడారు.కార్యక్రమంలో కందుకూరు పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎం. పద్మ, వ్య.కా.స. పట్టణ బాధ్యులు డిఎం. రాయుడు, సిఐటియు పట్టణ నాయకులు ఎస్‌ఏ గౌస్, టి.వెంకట్రావు పాల్గొన్నారు. పడమట మంగలపాలెం, గాజుల కాలువ, కనిగిరి రోడ్డు ఈ ప్రాంతాల్లో ఉన్న గ్రాడ్యుయేట్స్ కలిసి మీగడ వెంకటేశ్వర రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు.శుక్రవారం మండలంలోని నరుకూరులో సిఐటియు సమావేశం జరిగింది. సిఐటియు నాయకులు మారుబోయిన రాజా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో తమ వాయిస్ వినిపించేందుకు పిడిఎఫ్ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, బాబురెడ్డిల విజయం కోసం మనందరి కషి చేయాలన్నారు. సమావేశంలో మండల సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎస్. కె. మస్తానమ్మ, సిపిఎం నాయకులు వేగూరు వెంకయ్య, కాల్తిరెడ్డి రవణమ్మ, ఆశ వర్కర్స్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ, రేణుకమ్మ, విజయమ్మ, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, కమిటీ సభ్యులు వెంకట శేషయ్య, గోపి, మనోహర్, భాష, కనకయ్య, గూడ్స్ షెడ్ ముఠావర్కర్స్, ఆటో యూనియన్ వర్కర్స్, సిపిఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మిరియం వెంకటేశ్వర్లు

నెల్లూరు: మేధావులు సభల్లో విద్యావంతుల సభలలో మేధావులకే పట్టం కట్టాలని ఆ దిశగా పోరాడే ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులైన ఎం. వెంకటేశ్వర్ల రెడ్డికి, పి బాబు రెడ్డిలకు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలంటూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం 30వ డివిజన్‌లో డివైఎఫ్ఐ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో, పడారుపల్లి ప్రాంతంలోని నాలుగు సచివాలయం ప్రాంతాల్లో స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో, టెక్కెమిట్ట ప్రాంతంలో జిల్లా ఆటో కార్మిక సంఘం , రూరల్ ఆటో కార్మిక శాఖల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు, సభ్యులు వెంకటరమణయ్య మాల్యాద్రి పెంచల్ రెడ్డి మస్తానయ్య, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు, పడారు పల్లి సిపిఎం శాఖ కార్యదర్శులు ఒంగోలు సుధీర్, కాకు కామయ్య, కటికాల వెంకటసుబ్బయ్య, గోను చైతన్య, తంబు కిషోర్, రూరల్ ఆటో కార్మిక సంఘం కార్యదర్శి సుధాకర్, ఆర్‌టిసి ఆటో స్టాండ్ కోశాధికారి మౌలాలీ, కమిటీ సభ్యులు షఫీ, శేఖర్, టి.వెంకీ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను కలిసిన డిప్యూటీ ఎంఇఒ

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు ఉప విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన హరిప్రసాద్ కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర రెడ్డి ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తదుపరి ఉపవిద్యా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.కార్యాలయంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారిని పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. తదుపరి జరిగిన సమావేశంలో ఉప విద్యా శాఖ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం చాలా తక్కువగా ఉన్నందున స్టడీ అవర్స్ పై ప్రత్యేక దష్టి పెట్టి విద్యార్థులందరూఉత్తీర్ణులయ్యే విధంగా కషి చేయా లని కోరారు. ఎలాంటి సమస్యలున్న తమ దష్టికి తీసుకువచ్చి పాఠశాలలు సక్రమ నిర్వహణకు సహకరించాలని తెలిపారు. సమావేశంలో కందుకూరు, ఉలవపాడు ఎంఇఒలు వెంకటేశ్వర నాయక్, ప్రసాద్, ప్రధాన ఉపాధ్యాయులు మాధవరావు, సూర్య ప్రకాష్, అనురాధ, ద్వారకా రాణి, సలీం బాషా, తదితరులు పాల్గొన్నారు.



పుష్ప గుచ్ఛం అందజే స్తున్న దృశ్యం

గ్రిగ్ పోటీల్లో తోడేరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పొదలకూరు: ఈ నెల 21నుంచి 23వ తేదీ వరకు మహ్మదాపురం హైస్కూల్లో అట్టహాసంగా జరిగిన 98వ గ్రిగ్ మెమోరియల్ టోర్నమెంట్‌లో తోడేరు కెవస్ జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. బ్యాడ్మింటన్ జూని యర్స్ విభాగంలో ఎనిమిదో తరగతి విద్యార్థిని జి.విజయలక్ష్మి వ్యక్తిగత చాంపియన్ షిప్ సాధించగా, సీనియర్స్ విభాగంలో బాలుర జట్టు రన్నర్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం టి.ప్రసూన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణపట్నంలో వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: అదాని కష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా, అదాని ఫౌండేషన్ అపోలో ఫౌండేషన్ భాగస్వా మ్యంతో ప్రభుత్వం శుక్రవారం ఆరోగ్య తనిఖీ, కేన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహిం చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కష్ణపట్నం. గ్రామంలో 80 మందికి పైగా రోగులు ఆరోగ్య పరీక్షలు చేయిం చుకున్నారు. ఆదాని, ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ రంజన్ తెలిపారు. 80 మంది రోగులలో 9మంది కేన్సర్ స్క్రీనింగ్ కోసం గుర్తించబడ్డారు, వీరి సేకరించిన స్మెర్ నమూనాలను నెల్లూరులోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పరీక్షల కోసం పంపినట్లు తెలిపారు.అపోలో ఫౌండేషన్ చెందిన ఎం.గాయత్రితో పాటు అదాని ఫౌండేషన్‌కు చెందిన సుహర్షన్ వైద్య బందంతో కలిసి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు అందజేశారు.

వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్.

ఎంఎల్‌సి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి-పొదలకూరు: టీడీపీ తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం నిర్వహించారు. మండలంలోని తాటిపర్తి, బిరదవోలు ,మహమ్మదాపురం గ్రామాల్లో,పట్టణంలోని బాలుర ,బాలికల హై స్కూల్స్ లోనూ ,సచివాలయాల్లో, ప్రభుత్వ కార్యాల యాల్లో, ఉద్యోగులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాన్ బాబు మల్లికార్జున్ నాయుడు మాట్లాడారు.

గ్రీవెన్స్ సెల్ జిల్లా ప్రెసిడెంటుగా "తలమంచి"

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: వైసిపి జిల్లా గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్‌గా ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మండలంలోని కోవెరపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ తలమంచి సురేంద్ర బాబు ఎంపిక చేశారు. గ్రీవెన్స్ సెల్ జిల్లా ప్రెసిడెంట్ గా సురేంద్ర బాబు పేరును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు ప్రతిపాదించి ఆమోదం కోసం సిఎం జగన్మోహన్ రెడ్డికి పంపడం జరిగింది. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సురేంద్ర బాబు పేరును ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా సురేంద్ర బాబు మాట్లాడుతూ తనపై విశ్వాసంతో గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన మంత్రి గోవర్ధన్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.



క్రీడల్లో అదాని విద్యా మందిర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి–నెల్లూరు ప్రతినిధి :అదాని విద్యా మందిర్ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపి పథకాల సాధించిన పట్ల ఆదాని కష్ణపట్నం పోర్టు కార్పొరేటర్ అఫైర్స్ హెడ్ గంటా వేణుగోపాల్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో ముత్తుకూరు ఆర్ అండ్ ఆర్ కాలనీ అదాని విద్యా మందిర్ కు చెందిన 40 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి పథకాలను సాధించడం తోపాటు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అతని విద్యా మందిర్లో చదువుతోపాటు, క్రీడలకు ప్రత్యేక స్థానం కల్పించి విద్యార్థులను ప్రోత్సహించడం వారి ఉన్నత స్థాయికి ఆదాని ఫౌండేషన్ పాటుపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో అదాని విద్యా మందిర్ ప్రిన్సిపల్ జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ యువ స్వచ్ఛంద సేవా కార్యకర్తలుగా పనిచేసేందుకు ఆసక్తి కలిగిన యువతీ యువకుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తుందని జిల్లా యువజన అధికారి మహేంద్రరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహా రాలు– క్రీడా మంత్రిత్వ శాఖ, నెల్లూరు నెహ్రూ యువ కేంద్ర పరిధిలోని ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం, వింజమూరు, ఉదయగిరి, కోవూరు, ఇందుకూరుపేట, వెంకటాచలం, కావలి, పొదలకూరు, రాపూరు, ఉలవపాడు బ్లాక్లలో యువజన గ్రామీణ అభివద్ధి కార్యక్రమాల యందు సేవా భావంతో పని చేయుటకు ఆసక్తిగల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు 1వ ఏప్రిల్ 2023 తేదీ నాటికి 18 నుండి 29 సంవత్సరాల లోపు వయసు కలిగి, కనీసం పదవ తరగతి విద్య అర్హత కలిగిన వారు అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులు రెండు సంవత్సరాల కాలమునకు గాను 31.3.2025 వరకు కార్యకర్తలుగా పనిచేయవచ్చున్నారు.

పిఎంపి కార్యాలయంలో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

క్లినిక్‌ల పరిశీలనలో భాగంగా శుక్రవారం బుజబుజ నెల్లూరులోని జిల్లా పిఎంపి కార్యాలయాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పిఎంపి సభ్యుల నమోదు, విది విధానాలు, చేస్తున్న సేవాకార్యక్రమలు, పేదలకు అందిస్తున్న ప్రాథమిక వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య మాట్లాడుతూ పిఎంపిలు తమ పేరుకు ముందు డాక్టర్ అని, పేరు చివరన ఎవిధమైన డిగ్రీలను పొలిన విధంగా సంఘాల పేర్లను పొందుపం చకూడదన్నారు. తమ క్లినిక్‌లల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యసేవలు మాత్రమే అందించాలని, అధిక మోతాదులో అనవసరంగా యాంటీబయోటిక్ మందులను రాయవద్దు అని, అత్యవసర కేసులను దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలల్లో చేర్పించాలన్నారు. అనంతరం పిఎంపి రాష్ట్ర కోశాధికారి, జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ దేశంలో తమ అసోసియేషన్ ఏర్పడి 60 సంవత్సరాలైందని, జిల్లాలో 36 సంవత్సరాలు నుంచి పేద, మధ్యతరతి ప్రజలకు ప్రాథమిక వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. తమ సేవలను గుర్తించి ప్రభుత్వం ఎన్నో అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమములో నెల్లూరు డివిజన్ కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసులు, డిఎంహెచ్ఒ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్ఒ

వేలంలో రూ.61 లక్షలు ఆదాయం

ప్రజాశక్తి–వలేటివారిపాలెం: మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో కొండపై వివిధ షాపుల నిర్వహణకు సంబంధించి బహిరంగ వేలంపాటలు శుక్రవారం జరిగాయి. కొబ్బరిచిప్పలు పోగుచేసుకునే హక్కుకు కామినేని రఘురామయ్య రూ.17.50 లక్షలకు దక్కించుకున్నారు. కొబ్బరికాయల షాపులు రెండు జాలారి ప్రసాదు రూ.20.27 లక్షలు, అద్దములు, ఫొటోల షాపునకు జాలారి ప్రసాదు రూ.24.15 లక్షలకు పాడుకున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తెలిపారు. తలనీలాల పాట వాయిదా పడినట్లు వివరించారు. గతేడాది జరిగిన పాటల్లో పై మూడు అంశాలకు గాను రూ. 67.55 లక్షలు ఆదాయం రాగా, ప్రస్తుతం రూ. 61,92,000 లక్షలు ఆదాయం సమకూరింది. గతేడాదితో పోలిస్తే ఆదాయం రూ. 5.63 లక్షలు ఆదాయం తగ్గింది. ప్రస్తుతం పాట పాడుకున్న వారికి కొండపై 2023–24 ఆర్థిక సంవత్సరంలో అమ్ముకునేందుకు హక్కులుంటాయని ఇఒ చెప్పారు. పాటలను కందుకూరు దేవస్థాన అధికారి యడ్లపల్లి బైరాగిచౌదరి పర్యవేక్షించారు. కార్యక్రమంలో సిబ్బందితో పాటు పాటదారులు పాల్గొన్నారు.

ఆధార్ తప్పనిసరిగా ఉండాలి

రికార్డులు పరిశీలిస్తున్న డిఎల్‌డిఒ గంగభవాని

ప్రజాశక్తి-బిట్రగుంట

ప్రతి ఒక్కరికీ ఆధార్ తప్పనిసరిగా ఉండాలని డిఎల్‌డిఒ గంగ భవాని పేర్కొన్నారు. మండలంలోని మేజర్ పంచాయతీలు బోగోలు బిట్-1, బిట్-2, విశ్వనాథరావుపేట బిట్-1 సచివాలయాలను శుక్రవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఐదు సంవత్సరాల లోపల ఉన్న పిల్లలకు, ఆధార్ కార్డు పొందని వారికి అవగాహన కల్పించి తప్పనిసరిగా వారికి ఆధార్ కార్డు ఇప్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గోవిందరాజు, శ్రీదేవి, విశ్వనాథరావుపేట వైసిపి నాయకులు గందరి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

రవిబాబును కలిసిన ఎస్‌టిసెల్ నాయకులు

ప్రజాశక్తి-అల్లూరు

గవర్నర్ కోటాలో ఎంఎల్‌సి పొందిన కుంభా రవిబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ప్రకారం, నెల్లూరు జిల్లా చైర్మన్, వైసిపి మండల ఎస్‌టిసెల్ అధ్యక్షులు దాసరి పోలయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విజయవాడలో ఆయనను కలసి అభినందించి గిరిజనుల సమస్యలను వివరించామన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనులకు పెద్దపీట వేశారని హర్షం వ్యక్తం చేశారు. విశాఖ ఎంఎల్‌సిగా ప్రకటించడంపై ధన్యవాదాలు తెలిపారు. గతంలో తొలి ఎస్‌టి కమిషన్ చైర్మన్‌గా సేవలు అందించారని గుర్తు చేశారు.

టిడిపి నాయకులతో సమీక్ష

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన క్లస్టర్, బూత్ ఇంఛార్జులు పార్టీ నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోవు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను క్లస్టర్, బూత్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, కాంగ్రా రఘురామ నాయుడు, యన్నబత్తిన వెంకటేశ్వర్లు, యర్రం వెంకటేశ్వర్ రెడ్డి, అన్నంగి ఆదిశేషయ్య, పొట్లేళ్ల హరిబాబు, ఆవుల సురేష్, పాలకొర్తి శ్రీనివాసులు, అఫ్జల్ బాషా, నాటకాని సురేష్ చల్లా క్రాంతి, య.రవి, పందిపాటి మనోహర్, న్యస్త పవన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఇసుకపల్లి గ్రామం నుండి విరువూరు వరకు 8 కిలోమీటర్లు తారు రోడ్డును ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి రూ.2 కోట్ల 40 లక్షలతో తారు రోడ్డు నిర్మాణానికి నిధులు శాంక్షన్ చేయించారు. గత మూడు రోజుల నుంచి తారు రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నట్లు కాంట్రాక్టర్ తెలిపారు. తారు రోడ్డు నిర్మాణానికి సహకరించిన మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన గ్రిగ్స్ పోటీలు

ప్రజాశక్తి-సంగం

మండలంలోని కొరిమెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు జరిగిన నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన పలు మండలాల ఉన్నత పాఠశాలల జట్లకు సర్పంచ్ మీరమ్మ, జెడ్‌పిటిసి రావుల లక్ష్మి, ఎంపిపి నాగార్జున రెడ్డి, వైసిపి నాయకులు ప్రసాద్ రెడ్డి, కోటమ్మ ట్రోఫీలను అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు తప్పనిసరిగా అవసరమన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ జానకి రామ్, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాహనాలు వేలం

ప్రజాశక్తి-ఉదయగిరి

పలు రకాల కేసుల్లో పట్టుబడిన వాహనాలను సెబ్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి, ఆత్మకూరు సెబ్ సిఐ నయనతార ఆధ్వర్యంలో ఈ వేలం నిర్వహించారు. ఈ వేలంలో నాలుగు వాహనాలకు ప్రభుత్వం నిర్ణీత ధర కంటే అదనంగా చెల్లించిన వారు దక్కించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సెబ్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కథనాలు రాయడం సరికాదు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఓ దినపత్రికలో తప్పుడు కథనంపై వైసిపి నాయకులు శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎంఎల్ఎ మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఈ సందర్భంగా ఆ దినపత్రిక ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఎల్లో మీడియా విషపు రాతలు రాస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడిపిటిసి, జెసిఎస్ సచివాలయాల కో ఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్ ఆదిశేషయ్య, వైసిపి పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు మెలబంటి రాజశేఖర్, మహబూబ్ బాషా, పొడమేకల పెంచలయ్య, నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, సయ్యద్ జమీర్ బాషా, గుండాల మునిరెడ్డి, కొప్పోలు చిన్నపరెడ్డి, సురేష్ యాదవ్, రహీం, షేక్ రహీం, గుండాల మునిరెడ్డి, హరికిషోర్, సుబ్బయ్య, కలాం, జమ్రు, నందవరం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

మాట్లాడుతున్న ఎస్‌కె రెహనాబేగం

ప్రజాశక్తి-కావలి

రాజకీయాలకు అతీతంగా పిడిఎఫ్ ఎంఎల్‌సిలను గెలిపించుకోవాల్సిన అవసరం నిరుద్యోగులందరిపై ఉందని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహనాబేగం అన్నారు. సిఐటియు కావలి పట్టణ కమిటీ సమావేశం శుక్రవారం పట్టణ అధ్యక్షులు ఎ.వి.క్రిష్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో మార్చి 13వ తేదీన జరిగే ఎన్నికలలో పట్టభద్రుల నియోజక వర్గం నుండి ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డికి ప్రథమ ఓటువేసి గెలిపించుకోవాలని కోరారు. అనంతరం కార్మికులు, ఉద్యోగులు సమస్యలపై మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కాని వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. కార్మికులకు వేతనాలు సక్రమంగా ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకంలో మెనూ బిల్లులు రూ. 20 పెంచాలన్నారు. స్కూల్ స్వీపర్లకు రావాల్సిన మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ గౌరవాధ్యక్షులు పి.పెంచలయ్య, సిఐటియు కావలి పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, పట్టణ కమిటీ సభ్యులు పి.పెంచలనరసింహం, తురక సీనయ్య, బిడదల మహేష్, అంగన్‌వాడీ, ఆశాలు, స్కూల్స్ స్వీపర్లు, మున్సిపల్ తదితర రంగాల నుండి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులు పోక్కిరెడ్డి బాబు, మీగడ వెంకటేశ్వరరెడ్డిలను తమ ఓటుతో గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు మండలంలోని పలు శాఖల ఉద్యోగులను కోరుతూ శుక్రవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తహశీల్దార్ సుబ్బయ్యతో పాటు ఎంపిడిఒ కల్పన, పలు ప్రభుత్వ కార్యాలయంలోని ఉద్యోగులను కలిసి ఉద్యోగస్తులు అందరూ కలిసికట్టుగా పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అధ్యక్షులు టివివి ప్రసాద్, మైపాటి కోటేశ్వరరావు, శ్యామ్ రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 14వ వార్డు ముసునూరులో శుక్రవారం పిడిఎఫ్ అభ్యర్థుల తరుపున ఓటర్లను కలిసి పట్టభద్రుల ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదట ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో ప్రజా సంఘాల నాయకులు పసుపులేటి పెంచలయ్య, బి.కృష్ణయ్య, వై.కృష్ణమోహన్, ఎస్.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు

మాట్లాడుతున్న ఆర్‌డిఒ శీనానాయక్

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కావలి ఆర్‌డిఒ శీనానాయక్ రీసర్వే సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఆయన తహశీల్దార్ శ్రీరామకృష్ణతో కలిసి మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన రీ సర్వేపై పూర్తి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా తప్పిదాలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. అంతే కాకుండా తగు వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని తెలియజేశారు. డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, సర్వేయర్ అన్రూప్, సీనియర్ అసిస్టెంట్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

సెబ్ కార్యాలయం ఎదుట మహిళలు ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి

నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయం ఎదుట శుక్రవారం స్థానిక ఇందిరా గాంధీనగర్ మహిళలు ఆందోళన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ ఉయ్యాల ఆదయ్య, కావడి లక్ష్మీదేవిని సారాయి విక్రయిస్తున్నారంటూ గురువారం రాత్రి నెల్లూరు పోలీసులు వచ్చి అన్యాయంగా వారిని కొట్టి తీసుకువచ్చారని ఆరోపించారు. ఎస్‌టిలమైన తమను సారాయి అమ్మకపోయినా అన్యాయంగా తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేసి నిరసన తెలిపారు. ఎవరు సమాచారం ఇచ్చారని ఇలా అక్రమ దాడులు నిర్వహించి కాలనీ వాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ తీసుకురావడం అన్యాయమని ఇలా మళ్లీ పురావృతం కాకుండా కాలనీవాసులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డి.ఎస్.పి.వెంకటరమణ

నిందితులు అరెస్ట్

క్రైం కార్నర్

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ సిఐ పరిధిలోని బిట్రగుంట పోలీసు స్టేషన్ పరిధిలోని కడనూతల గ్రామంలోని ఆర్.ఎస్.ఆర్. ఇంజినీ రింగ్ కళాశాల విద్యార్థి తేలపూల ప్రదీప్(21) ఇటీవల మనస్థాపానికి గురై రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషయంలో అందుకు కారకులైన నిందితులు శెట్టిపల్లి సన్ని, ప్రేమల దిలీప్‌లను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. కేసులో మరో నిందితుడు కొర్సిపాటి నరసింహారెడ్డి పరారీలో ఉన్నాడు. ఈ మేరకు కావలి డిఎస్.పి. వెంకటరమణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను తెలియజేశారు. నిందితులు కాలేజీకి వెళుతున్న ప్రదీప్‌ను, అతని స్నేహితులను బెదిరించి, డబ్బులు వసూలు చేసేవారని, వారి వేధింపులకు తాళలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కావలి రూరల్ సి.ఐ. రాజేష్ ఆధ్వర్యంలో సిబ్బంది సహకారంతో ఈ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న సిమెంట్ ట్యాంకర్

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడు సమీపంలోని నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై మోటార్ బైక్‌ను సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. బళ్లారి నుండి కృష్ణపట్నం వెళ్తున్న ట్యాంకర్ సపోటా పండ్లుతో వస్తున్న బైక్‌ను వెనుక వైపు నుండి ఢీకొనగా వ్యక్తికి తీవ్ర గాయాలు కాగాక్షతగాత్రుని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడిన వ్యక్తి పల్లవోలుకు చెందిన ఖాసీంగా గుర్తించారు. పోలీసులు సిమెంట్ ట్యాంకర్‌ను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం పోలీసులు తెలియజేశారు. వివరాల మేరకు.. ఆత్మకూరు పట్టణంలోని జెఆర్ పేట ప్రాంతానికి చెందిన గోపి అనే వ్యక్తికి తన సమీప బంధువులతో ఆస్తి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో పలుమార్లు గోపి బంధువులను దూషిస్తూ గొడవలకు పాల్పడేవారు. ఈ క్రమంలో అతనికి బాబాయి వరుసయ్యే చెన్నైకి చెందిన ప్రేమ్‌రాజ్ అనే వ్యక్తి ఈ గొడవలు సర్దుబాటు చేసేందుకు శుక్రవారం ఆత్మకూరు వచ్చాడు. గోపితో సమీప బంధువుతో మాట్లాడే క్రమంలో ప్రేమ్‌రాజుపై ఇనుపరాడ్డుతో గోపి దాడికి పాల్పడ్డాడు. ప్రమాదం నుంచి ప్రేమరాజ్ తృటిలో తప్పించుకున్నాడు. అయినా భుజంపై తీవ్ర రక్త గాయమైంది. బాధితుని ఫిర్యాదు మేరకు విచారణ చేసి గోపిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివశంకర తెలిపారు. కోర్టుకు హాజరు పరచుతున్నట్లు తెలిపారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై ఎస్ఐ విశ్వనాథరెడ్డి శుక్రవారం వాహనాలు తనిఖీలు చేపట్టారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ధరించకపోవడం, సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన, అతివేగంతో వెళ్లిన, వాహనం నడుపుతూ ఫోన్‌లో మాట్లాడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న వేదిక నాయకులు

ప్రజాశక్తి-కావలి

తాగునీరు, పారిశుధ్య, మున్సిపల్ అవినీతి, తదితర సమస్యలపై మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావుని "ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక" శుక్రవారం కావలిలో కలిసి వినతి పత్రం సమర్పించారు. కావలి పట్టణంలో మంచినీటి ఎద్దడికి తక్షణమే చర్యలు తీసుకోవాలని, మెరుగైన పారిశుధ్యం కోసం చర్యలు తీసుకోవాలని, మున్సిపాల్టీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేయాలని కోరింది. ఈ సందర్భంగా వేదిక కన్వీనర్ కరవదిభాస్కర్, జ్యోతి బాబురావు, పసుపులేటి పెంచలయ్య, గడే.నాగార్జున, వై.కృష్ణ మోహన్ మాట్లాడుతూ కావలిపట్టణంలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని, గత10రోజులుగా పట్టణప్రజలకు తాగునీరు అందించలేని దుస్థితిలో మున్సిపల్ అధికారులు ఉన్నారని విమర్శించారు. నీటి పైపులు పగిలిపోవడం రిపేరు చేయడం నిత్యం జరుగుతున్నాయని, రిపేర్ల వల్ల రోజుల తరబడి తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వీటికి శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నం చేయకుండా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకే మున్సిపాలిటీ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ట్యాంకర్లకు పెడుతున్న ఖర్చు ఫలితంగా మున్సిపల్ ఖజానాకు భారీగా గండి పడుతుందన్నారు. అమృత పథకం కింద తాగునీటి పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఓవర్ హెడ్‌ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల నిర్మాణం గతంలోనే దాదాపు పూర్తయినా కూడా వాటిని తక్షణమే పూర్తి చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఎందుకు చూపడం లేదో అర్థం కావడం లేదని తెలిపారు. కనుక తక్షణమే అమృత పథకం పనులను పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కారం చేయాలన్నారు. మోటార్ల రిపేరు పేరుతో లక్షల రూపాయలు అవినీతి జరుగుతుందన్నారు. రిపేరుకు పెట్టే ఖర్చుతో కొత్త మోటార్లు చాలా కొనవచ్చన్నారు. అంతేకాక కావాలనే శాశ్వత పరిష్కారం చూడకుండా ట్యాంకర్లతో తోలి సొమ్ము చేసుకోవాలని అధికారులు ఆలోచన చేస్తున్నారని తెలిపారు. కావలి పట్టణంలో పారిశుధ్యం దారుణంగా ఉందన్నారు. గత 4 సంవత్సరాలుగా దోమల నివారణకు ఫాగింగ్ లేదన్నారు. కాలువల వద్ద బ్లీచింగ్ లేదన్నారు. ఇప్పుడు ఏదో నామమాత్రంగా కొన్ని చర్యలుచేపడుతున్నారని తెలియజేశారు. పట్టణంలో పందులకు కొదవ లేదని, కావలి పారిశుధ్యానికి పందులు తీవ్ర ఆటంకంగా మారాయన్నారు. అయినా వాటి నివారణకు మున్సిపల్ ఏ చర్యలు తీసుకోవడం లేదన్నారు. పైగా పట్టణ జనాభాకు తగిన విధంగా కార్మికులు, సిబ్బంది లేరని, ఉన్న కార్మికుల మీదే ఎక్కువ భారం పడుతుందని తెలిపారు. కనుక కార్మికులను, సిబ్బందిని పెంచి పారిశుధ్యం మెరుగుపర్చాలన్నారు. కావలి మున్సిపాల్టీలో అవినీతి విలయతాండవం చేస్తుందని తెలిపారు. అక్రమ లేఅవుట్లకు, అక్రమ అపార్టమెంట్ల నిర్మాణాలకు, అక్రమ షాపింగ్‌మాల్స్ నిర్మాణాలకు నిలయంగా మారిందని, మున్సిపాల్టీ స్థలాల ఆక్రమణ యథేచ్ఛగా జరుగుతుందన్నారు. మున్సిపాల్టీలో ఏ అనుమతులకైనా సరే భారీ మెత్తంలో ప్రజలు ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. మున్సిపల్ అథారిటీ లేని రశీదులతో, ప్రజల నుండి పన్నుల పేరుతో భారీగా వసూలు చేస్తున్నారన్నారు. ఇలా అనేక అవినీతి, ఆక్రమణలు జరుగుతున్నాయని, తక్షణమే విచారణ జరిపించాలన్నారు.

జాతీయ ఉద్యాన ప్రదర్శనలో రైతులు

ప్రజాశక్తి-మర్రిపాడు

జాతీయ ఉద్యాన పరిశోధన సంస్థ బెంగళూరులో ఫిబ్రవరి 22 నుండి 25వరకు జరిగే జాతీయ ఉద్యాన ప్రదర్శనలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ శివ జ్యోతి ఆధ్వర్యంలో జిల్లా ఉద్యాన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఉద్యాన ప్రదర్శనలో అన్ని రకాల పంటల కొత్త రకాలను, కొత్త టెక్నాలజీలను, వివిధరకాల కూరగాయలు, పండ్లు, పూల తోటల నర్సరీలను, వివిధ పంటల విత్తనాలను ప్రదర్శించారు. జిల్లా రైతులకు ఉపయోగకరంగా ఉంటుదన్న ఉద్దేశంతో ఈ విజ్ఞాన యాత్ర చేపట్టామన్నారు. సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్ కుమార్ నాయక్ జిల్లాలో ఉద్యాన పంటలను సాగు చేస్తున్నరైతులను ఎంపిక చేసి జాతీయ ఉద్యాన ప్రదర్శనలో ఏరోఫోనిక్స్, హైడ్రోఫోనిక్స్, ఆక్వా ఫోనిక్స్, నేలతో సంబంధం లేకుండా గ్రో బ్యాగ్స్ పద్ధతిలో పంటలను పండించే విధానం గూర్చి వివరించారు. నిమ్మ తోటల్లో తరుచుగా వచ్చు ఎండు తెగులు నివారణకొరకు ప్రదర్శించిన డెమొ యూనిట్లు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ ఉద్యాన పరిశోధన సంస్థలో ఇన్ సర్వీస్‌లో పిహెచ్.డి చేస్తున్న ఉద్యాన శాస్త్రవేత్త నారాయణ స్వామి తెలుగు రాష్ట్రాల రైతులకు జాతీయ ఉద్యాన ప్రదర్శనలో ఉన్న అన్ని రకాల డెమొ యూనిట్లను, అక్కడ జరుగుతున్న పరిశోధనల గురించి, కొత్త రకాల కూరగాయల పంటల గురించి వివరించారు.



మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసులరెడ్డి

భూ సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని శకునాల పల్లిలో జరిగే భూ రీసర్వేకు పంచాయతీ రైతులు గ్రామస్తులు సహరించాలని తహశీల్దార్ సానా.శ్రీనివాసుల రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం మండల పరిధిలోని సచివాలయం ఆవరణంలో రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శకునాలపల్లి, కుర్రపల్లి రైతులకు భూ సర్వేపై అవగాహన కల్పించి సర్వే చేపట్టే రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. భూ రీసర్వేతో రైతులు తమ పొలం విస్తీర్ణం తెలుసుకోవచ్చని ఆన్లైన్ల పేర్లను నమోదు చేసుకోని సర్వే చేసుకోవచ్చన్నారు. వన్ బీ, అడంగల్ లో ఏదైనా తప్పులు ఉంటే సవరించుకోవచ్చని సర్వేలో తమ దగ్గర ఉన్న భూ సంబంధిత ధ్రువపత్రాలను దగ్గరలో ఉంచుకొని సిబ్బందికి సహరించి సర్వే చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి, సచివాలయం సిబ్బంది, అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా గ్రావెల్ తరలింపు

- గోరంత అనుమతులు.. కొండంత తవ్వకాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఇష్టానుసారంగా గ్రావెల్ తరలిస్తున్న ప్రాంతం

ఆత్మకూరు పురపాలక పరిధిలోని వెంకటరావుపల్లి పొలాల నుంచి ఇష్టానుసారంగా గ్రావెల్ తరలిస్తున్నారు. గత కొద్ది రోజులుగా సాగుతున్న ఈ గ్రావెల్ తవ్వకాలు తరలింపుతో పొలాలకు వెళ్లే రహదారి పెద్దపెద్ద గుంతలుగా తయారైంది. స్థానిక రైతులు ఈ సందర్భంగా మీడియాకు విన్నవించారు. ఇతర్లింపు అనుమతులు కేవలం ఒకటి రెండు ఎకరాల్లోనే తీసుకున్నారని అయితే అక్కడ పరిస్థితి చూస్తే 20 నుంచి 30 ఎకరాలపైగా భూములలో ఇష్టానుసారంగా గ్రావెల్ తవ్వకాలు జరిపి తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ గ్రావెల్‌ను మున్సిపల్ పరిధిలోని పలు ప్రయివేట్ లేఅవుట్లకు తరలిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు.

వరికుంటపాడులో కరెంటు కోత

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని పెద్దిరెడ్డిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని విరువూరు, కృష్ణంరాజుపల్లి, కొండయ్యపాలెం, ధర్మవరం, తదితర ప్రాంతాలలో రైతుల కోసం వేస్తున్న హెచ్‌డి లైను కారణంగా గ్రామాల్లో నివాసిత ప్రాంతాలలో ఉండే కరెంటును ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు కరెంటు కోత విధించడం ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. గత మూడు రోజుల నుండి ఉదయం నుండి సాయంత్రం వరకు కరెంటు కోత విధించడం వల్ల అనేక రకాలుగా వేసవికాలంలో ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఎందుకు కరెంటు కోత విధిస్తున్నారు. అర్థం కావటం లేదని సబ్ స్టేషన్‌లో అడిగితే మాత్రం తాము లైన్ కంటిన్యూ ఇచ్చి ఉన్నామని తెలిపారు. తమ దగ్గర ఎలాంటి కోత లేదని తెలుపుతున్నారు. పిల్లలకు పరీక్షలు దగ్గరయ్యే టైంలో ముందస్తు హెచ్చరికలు లేకుండా కరెంటును గంటలపాటు కోత విధించడం సరైన విధానం కాదని ప్రజల సమస్యలను కూడా దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ వారు తగిన ఏర్పాట్లు చేయాలని వారు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చర్యలు

ఆక్రమణ భూమిని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రభుత్వం భూములు ఆక్రమిస్తే కఠినచర్యలు చేపడతామని తహశీల్దారు లక్ష్మీనరసింహం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మండలంలోని బోయిల చిరువెళ్ల గ్రామంలో ప్రభుత్వ భూమిలో ఓ మతానికి చెందిన వ్యక్తి దర్గా అరుగు నిర్మాణం చేపట్టాలని జెండా నాటాడని తెలిపారు. ఈ విషయాన్ని స్థానికులు విఆర్ఒ అధికారులకు తెలపడంతో విషయం తెలుసుకున్న సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ శివ శంకర్‌రావుతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించి తొలగించామన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు తెలియజేశారు.

ఉదయగిరి ఎంఎల్‌ఎకు కొమ్మి పరామర్శ

ప్రజాశక్తి-మర్రిపాడు



ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని శుక్రవారం ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు పరామర్శించారు. తాజా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ఆయనవెంట విజయ డెయిరీ డైరెక్టర్ తలచీరు సుబ్బరాయుడు, పి.చంద్రశేఖర్ నాయుడు, గంగినేని శ్రీనివాసులు నాయుడు, బాలయ్య తదితరులున్నారు.

పాఠశాలకు రసాయనాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత జెడ్‌పి ఉన్నత పాఠశాలలకు రసాయనాలు ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ అందజేశారు. శుక్రవారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం వారు రెండవ విడతగా మరుగుదొడ్లను శుభ్రం చేయడానికి సరఫరా చేసిన టాయిలెట్ క్లీనర్స్, టాయిలెట్ బౌల్ క్లీనర్స్, ఎయిర్ ఫ్రెష్నర్స్ రసాయనాలను అన్ని ప్రభుత్వం పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ప్రభుత్వం వారు మరుగుదొడ్లను శుభ్రం చేయడానికి సరఫరా చేసిన ఈ రసాయనాలను ప్రతిరోజు టాయిలెట్స్‌ను శుభ్రపరిచేందుకు ఉపయోగించే విధంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఆయాలకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన దంపతులకు ఆనం ఆశీర్వాదం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ కుమార్తె నిఖిత, వంశీకృష్ణల వివాహం శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థిక మంత్రి, వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

తాగునీటి కోసం ఆందోళన

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం క్రిస్టియన్ పేట, కోళ్లఫార సంఘం, పేరంటాలమ్మ తోపుకు చెందిన పలువురు గ్రామస్తులు గతవారం నుండి తాగునీరు సరఫరా కాకపోవడంతో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. గ్రామస్తులు మాట్లాడుతూ అవసరాలకు సకాలంలో నీరు సరఫరా కాకపోవడంతో తీవ్రఇక్కట్లు ఎదుర్కొంటున్నామని మాగోడు పట్టించుకునే నాథుడే కరువయ్యారని దుయ్యబట్టారు. అనేకమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలంటే డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్ మాట్లాడుతూ సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఏఈ ద్వారా పైపులైన్లు పరిశీలించి తాగునీరు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.